## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 77 సోమవారం, అక్టోబర్ 14, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# జాతీయ రహదారిపై వాహనాల వరద

**టోల్ ప్లాజాల వద్ద భారీగా బారులు.. పంతంగి, కేతేపల్లి వద్ద కిక్కిరిసిన వాహనాలు**

**హైదరాబాద్‌కు జనం తిరుగుపయనం.. దసరా పండుగ ముగియడంతో నగరానికి**



దసరా పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. శనివారం ఊరూరా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శమీ పూజలతోపాటు బొడ్రాయి, గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి జమ్మిచెట్టును దర్శించుకున్నారు. జమ్మి ఆకును సేకరించి ఒకరికొకరు పంచుకొని అలయ్ బలయ్ తీసుకున్నారు. పాలపిట్టను తిలకించి పరవశించిపోయారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ వధ కార్యక్రమం నిర్వహించారు. కాగా, దసరా పండుగ నేపథ్యంలో వరుస సెలవులు రావడంతో హైదరాబాద్ నుంచి ఏపీ రాష్ట్రంతోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి తిరిగి పయనమైన వాహనాలతో ఆదివారం రహదారులు కిక్కిరిసిపోయాయి. వివిధ టోల్ ప్లాజాల వద్ద వందల సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. పలుటోట్ల అదనపు కౌంటర్ల ద్వారా పంపించినా.. వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉదయం నుంచే వాహనాల రాకపోకలు పెరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో, నల్లగొండ జిల్లా కేతేపల్లి టోల్‌గేట్ వద్ద

(మిగతా 2వ పేజీలో)



# సొంతూరిలో సీఎం దసరా సంబరాలు

**సీఎం హెూదాలో తొలిసారిగా**

**కొండారెడ్డిపల్లికి వచ్చిన రేవంత్‌రెడ్డి**

కొడంగల్: సీఎం రేవంత్‌రెడ్డి దసరా పండుగ సందర్భంగా శనివారం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. ముఖ్య మంత్రి హెూదాలో తొలిసారి స్వగ్రామానికి వచ్చిన రేవంత్‌రెడ్డికి అడుగ డుగునా పూలు, డప్పు వాయిద్యాలు, బతుకమ్మలు, కోలాటాలతో గ్రామ స్తులు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల నడుమ దసరా వేడుకలు జరుపుకొన్న సీఎం రేవత్‌రెడ్డి అందరినీ పలకరిస్తూ గ్రామస్తుల్లో పండుగ సంబురాన్ని రెట్టింపు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హెలీకాప్టర్‌లో చేరుకున్నారు. కొండా రెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, కల క్టర్ సంతోష్, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి తన ఇంటి నుంచి

(మిగతా 2వ పేజీలో)

# నేటి నుంచి పల్లె పండుగ

- 20 వరకూ పంచాయతీ వారోత్సవాల నిర్వహణ
- 3 వేల కి.మీ. సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ
- కంకిపాడులో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శ్రీకారం
- టూర్ షెడ్యూల్ ప్రకటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- సంక్రాంతి నాటికి రోడ్లు పూర్తయ్యేలా ప్రణాళికలు
- అందుబాటులో ఉన్న ఉపాధి నిధులతో బిల్లుల చెల్లింపు
- పనులు చేపట్టేందుకు ముందుకు వస్తున్న కాంట్రాక్టర్లు



అమరావతి : రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది. ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత మొట్టమొదటసారిగా చేపట్టనున్న 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల'కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు 14న సోమవారం భూమి పూజ చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అన్నీ జిల్లాల్లో కలెక్టర్లు గ్రామసభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించి 3 వేల కి.మీ మేర సిమెంట్ రోడ్లకు ఇప్పటికే పరిపాలన అనుమతి మంజూరు చేశారు. సాంకేతిక ఆమోదం కోసం

(మిగతా 2వ పేజీలో)



**డీయూ మాజీ ప్రొఫెసర్**

# సాయిబాబా కన్నుమూత

ఢిల్లీ: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, ఉద్యమకారుడు, రచయిత, విద్యావేత్త జీ.ఎన్ సాయిబాబా కన్నుమూశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. నక్సల్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో గతంలో సాయిబాబాను అరెస్టు చేశారు. దాదాపు 9 ఏళ్లపాటు ఆయన జైల్లోనే గడపాల్సి వచ్చింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే అభియోగాలపై 2014లో మహారాష్ట్ర పోలీసులు సాయిబాబాను అరెస్ట్ చేశారు. సాయిబాబా కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేసింది. 2017లో గడ్చిరోలి కోర్టు నిందితులకు జీవితఖైదు విధించగా.. ఆయన నాగ్‌పూర్ జైల్‌లో శిక్ష అనుభవించారు. అనంతరం

(మిగతా 2వ పేజీలో)

**చీఫ్‌విప్‌గా 'పట్నం' నియామకం**

# రాజ్యాంగ విరుద్ధం

**మండలి చైర్మన్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీని**

**ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఎలా నియమిస్తారు**

**మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం**





# మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య

ముంబైలో కాల్చి చంపిన
ముగ్గురు వ్యక్తులు..
కుమారుడి కార్యాలయం
వద్ద ఉండగా ఘటన
తమ పనేనన్న
లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్

# వరద నిర్వహణలో స్టార్టప్‌లది కీలక పాత్ర

**వాటి సహకారంతోనే వేగంగా**

**సహాయం: మంత్రి లోకేశ్**





# రానున్నది గ్రీన్ పవర్ యుగం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు**

**మంత్రులు పొంగులేటి,**

**తుమ్మలతో కలసి బయోమాస్ పవర్ ప్లాంట్ ప్రారంభం**

అశ్వారావుపేట: ప్రపంచంలో రానున్నది గ్రీన్ పవర్ యుగమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రూ.36.50 కోట్లతో నిర్మించిన 2.5 కేవీ బయోమాస్ పవర్‌ప్లాంట్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు, వంట చెరుకును మండించకుండా జలవిద్యుత్, పవన విద్యుత్‌తోపాటు గ్రీన్ పవర్ యుగం రాబోతోందని చెప్పారు. కాలుష్యం లేకుండా ప్రకృతిలోని వనరుల సహకారంతో విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఇందుకోసం రాష్ట్రంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టుల కింద సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తామని భట్టి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు పరిధిలోని రైతులకు సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని, రాబోయే ఆరేళ్లలో 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యం లక్ష్యంగా

(మిగతా 2వ పేజీలో)

# నేటి నుంచి పల్లె పండుగ



ఇంజనీర్లు అంచనాలు రూపొందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పెనమలూరు నియోజకవర్గం కంకిపాడులో జరిగే భూమిపూజలో పాల్గొంటారు. అదే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పంచాయతీరాజ్‌శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. సిమెంట్ కొనుగోలుకు సంబంధించి ఒక్కో బస్తా రూ.270 చొప్పున స్థానిక మార్కెట్లలో కొనుగోలు చేసి వాడుకోవాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఆమోదించిన క్వారీల నుంచి సేకరించాలని పేర్కొంది. ప్రతి రోడ్డు పని వద్ద వర్క్‌సైట్ బోర్డు ఏర్పాటు చేయాలని, దానిపై ఆయా పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ఉండాలని సూచించింది. అన్ని పనులకు సంబంధించి పౌరసమాచార బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాణ్యతతో కూడిన సిమెంట్ రోడ్లను జనవరి లోపు పూర్తి చేయాలని, వీటిని క్వాలిటీ కంట్రోల్, సోషల్ ఆడిట్ విభాగం తనిఖీ చేస్తుందని మార్గదర్శకాల్లో తెలిపింది. రానున్న సంక్రాంతి నాటికి సిమెంట్ రోడ్లును ప్రారంభించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

**భూమి పూజల్లో ఎమ్మెల్యేలు**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సిమెంట్ రోడ్ల భూమి పూజకు ఎమ్మెల్యేలు టూర్ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 14 నుంచి 20 వరకు వారంతా ఆయా ప్రాంతాల్లో చేపట్టనున్న భూమి పూజల్లో నిమగ్నమవుతారు. సీఎం చంద్రబాబు కూడా ఎక్కడో ఒకచోట ఈ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది. అయితే ఇంకా షెడ్యూలు ఖరారు కాలేదు. ఐదేళ్ల తర్వాత చేపట్టనున్న సిమెంట్ రోడ్ల భూమిపూజను ఒక పండుగలా ప్రారంభించాలని సర్కారు యోచి స్తోంది. ఉపాధి నిధులు అందుబాటులో ఉండటంతో బిల్లు చెల్లింపులకు ఢోకాలేదని తెలియడంతో పనులు చేపట్టేందుకు గ్రామాల్లో కాంట్రాక్టర్లు ముందుకొస్తున్నారని అధికారులు చెబుతున్నారు.

**మెటీరియల్ నిధుల సద్వినియోగం దిశగా**

ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ నిధుల సద్వినియోగం ఐదేళ్ల తర్వాత ప్రారంభమవుతోంది. ఈ ఏడాదిలో రూ.3వేల కోట్ల నిధులతో 3 వేల కి.మీ. సిమెంట్ రోడ్లు , 500 కి.మీ. తారు రోడ్ల నిర్మాణం, 22 వేల మినీ గోకులాలతో పాటు పలు వ్యక్తిగత ఆస్తులను పేదలకు కల్పించనున్నారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో ఉపాధి పథకం మెటీరియల్ నిధులు విస్తృతంగా వినియోగించుకొనేవారు. వైసీపీ సర్కారు వచ్చిన తర్వాత ఉపాధి పథకం స్ఫూర్తిని దెబ్బతీయడంతో పాటు మెటీరియల్ నిధులు వాడుకోవడంలో విఫలమైంది. గత చంద్రబాబు ప్రభుత్వం సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లతో పాటు పలు సాగు, తాగునీటి వనరుల కల్పనకు ఈ నిధులను వాడి సద్వినియోగం చేసుకుంది. అయితే వైసీపీ హయాంలో మొదటి ఏడాది సరైన ప్రణాళికలు లేక నిధులు వృథా అయ్యాయి. ఆ తర్వాత జగనన్న కాలనీల లెవలింగ్ పనులంటూ కొండల్లో, చెరువుల్లో మట్టి పోసి వైసీపీ కార్యకర్తలకు అప్పనంగా నిధులు దోచిపెట్టారు. అలాగే సచివాలయ భవనాల నిర్మాణాలు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో రూ.వేల కోట్ల ఉపాధి నిధులను దుర్వినియోగమయ్యాయి.

# మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య

## ముంబైలో కాల్చి చంపిన ముగ్గురు వ్యక్తులు..

## కుమారుడి కార్యాలయం వద్ద ఉండగా ఘటన

## తమ పనేనన్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్



ముంబై, అక్టోబరు 13: మాజీ మంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్)కి చెందిన నాయకుడు బాబా సిద్ధిఖీ హత్యకు గురయ్యారు. ముంబైలో ఆయనను ముగ్గురు వ్యక్తులు కాల్చి చంపారు. బాబా శనివారం రాత్రి బాంద్రాలోని తన కుమారుడు, వాంద్రే ఎమ్మెల్యే అయిన జీషన్ సిద్దిఖీ కార్యాలయం వద్ద ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కాల్పుల అనంతరం ఆయనను లీలావతి ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. బాంద్రా పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాబా సిద్దిఖీ (66) మంత్రిగా పనిచేశారు. గత రెండు ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. ఈ సంవత్సరం ఎన్సీపీలో చేరారు. ముంబైలో ముస్లిం నాయకుడిగా బాగా పలుకుబడి కలిగిన సిద్దిఖీ.. బాలీవుడ్ స్టార్ కథానాయకుడు సల్మాన్‌ఖాన్‌కు అత్యంత సన్నిహితులు. ఓ దశలో తీవ్ర విభేదాలతో కనీసం పలకరింపులు లేని సల్మాన్–షారూక్ ఖాన్ మధ్య సయోధ్య కుదిర్చింది సిద్దిఖీనే. సంజయ్ దత్ సహా పలువురు నటీ నటులతోనూ ఆయకు దగ్గరి సంబంధాలున్నాయి. ఈయన ఇచ్చే భారీ ఇఫ్తార్ విందులకు బాలీవుడ్ నటులు పెద్దఎత్తున తరలివచ్చేవారు. కాగా, సిద్దిఖీపై కాల్పులకు పాల్పడిన ముగ్గురిలో ఇద్దరిని పట్టుకున్నామని, మరొకరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో గుర్మైల్(23) హరియాణాకు చెందినవాడు. మిగతా ఇద్దరు యూపీ వాసులైన ధర్మరాజ్(19), శివకుమార్. శివకుమార్ పరారీలో ఉన్నాడు. హత్యకు కుట్రదారులుగా, నిందితులకు సాయపడినవారిగా భావిస్తున్నవారిలో ప్రవీణ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అక్తర్ కోసం గాలిస్తున్నారు. అయితే, ధర్మరాజ్ వయసు ఆధార్ ప్రకారం 21గా ఉన్నప్పటికీ.. అతడు మైనర్ (17)నని పేర్కొనడంతో వయసు నిర్ధారణ పరీక్షలకు కోర్టు ఆదేశించింది. మరోవైపు సిద్దిఖీ హత్యకు కొన్ని నెలలుగా నిందితులు ప్రణాళికలు రచించారని, ముంబై, పుణెలలో నివాసం ఉన్నారని, సిద్దిఖీ ఇల్లు, కార్యాలయంపై నిఘా పెట్టారని పోలీసులు తెలిపారు. హత్యకు గాను రూ.50 వేల అడ్వాన్స్ తీసుకున్నారని, ఆయుధాలను బిష్ణోయ్ గ్యాంగ్ సరఫరా చేసిందని పేర్కొన్నారు. సిద్దిఖీ హత్య తమ పనే అని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఈ మేరకు గ్యాంగ్ సభ్యుడొకరు ఫేస్ బుక్‌లో పోస్ట్ పెట్టాడు. సల్మాన్‌తో పాటు దావూద్ ఇబ్రహీంతో సంబంధాలున్నందుకే అతడిని హతమార్చినట్లు పేర్కొంది. సిద్దిఖీ హత్యతో సల్మాన్ ఇంటి వద్ద భద్రతను పెంచారు. సల్మాన్ ఆదివారం సాయంత్రం సిద్దిఖీ ఇంటికెళ్లి భౌతిక ఖాయానికి నివాళి అర్పించారు. ఆ సమయంలో ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శనివారం సల్మాన్ బిగ్ బాస్ షూటింగ్ రద్దుచేసుకుని ఆస్పత్రిలో సిద్దిఖీ మృతదేహాన్ని సందర్శించారు.

# చీఫ్‌విప్‌గా 'పట్నం' నియామకం రాజ్యాంగ విరుద్ధం

## మండలి చైర్మన్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీని ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఎలా నియమిస్తారు

## మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్: శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా పట్నం మహేందర్‌రెడ్డి నియామకం రాజ్యాంగ విరుద్ధమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మహేందర్‌రెడ్డి అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉండగా, ఆయనను చీఫ్ విప్‌గా మండలి చైర్మన్ ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందనడానికి ఈ నియామకం ఓ ఉదాహరణ అని అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా మహేందర్‌రెడ్డిని చీఫ్‌విప్‌గా నియమించారని ధ్వజమెత్తారు. సభలో బిల్లులు పాస్ చేయించడం, ప్రభు త్వ బిజినెస్ జరిగేలా చూడడం చీఫ్‌విప్ బాధ్యత అని అన్నారు. 'బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన మహేందర్‌రెడ్డి ఎవరికి విప్ జారీ చేస్తారు? అధికార పార్టీ సభ్యులకా.. ప్రతి పక్ష పార్టీ సభ్యులకా?'అని ప్రశ్నించారు. శాసనసభ సమావేశాలు ముగిసే నాటికి బీఆర్ఎస్ పార్టీ సభ్యుల సంఖ్య 38 అని స్పీకర్ చెప్పారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ వారు కూడా చెప్పారని గుర్తు చేశారు. అయితే మార్చి 15వ తేదీన మహేందర్‌రెడ్డిని చీఫ్‌విప్‌గా నియమిస్తూ గెజిట్ విడుదల చేశారని, మార్చిలో చీఫ్‌విప్ అయితే పంద్రాగస్టు, జూన్ 2, సెప్టెంబర్ 17న ఎమ్మెల్సీగా ఆయన జెండా ఎగురవేస్తారని జీఏడీ జీవో ఎలా ఇస్తుందని హరీశ్ ప్రశ్నించారు. అనర్హత వేటు వేయాల్సిన కౌన్సిల్ చైర్మన్.. స్వయంగా మహేందర్‌రెడ్డి చీఫ్‌విప్‌గా నియమి తులైనట్లు బులెటిన్ ఇవ్వటం సరికాదన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి ఇప్పుడు ఏ పార్టీకి చెందిన వ్యక్తో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

# డీయూ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

సుప్రీంకోర్టు ఆదేశాలతో బాంబే హైకోర్టు విచారణ చేపట్టింది. సాయిబాబాను నిర్దోషిగా బాంబే హైకోర్టు ప్రకటించింది. మార్చి నెలలో నాగ్‌పూర్ జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. సాయిబాబా 1967లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఒక పేద రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన పోలియో కారణంగా ఐదేళ్ల వయస్సు నుంచి వీల్ చైర్‌ను ఉపయోగిస్తున్నారు. ఆయన జైలులో ఉన్న సమయంలో అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. సాయిబాబా ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్ లాల్ ఆనంద్ కళాశాలలో చాలా ఏళ్లు ఇంగ్లీష్ బోధించారు. ఆయన మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నారనే కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఫిబ్రవరి 2021లో ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్ లాల్ ఆనంద్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి నుండి తొలగించబడ్డారు. మావోయిస్టులతో లింకు ఉందన్న కారణంగా మహారాష్ట్ర పోలీసులు 2014లో ఢిల్లీ యూనివర్సిటీ రామ్‌లాల్‌ఆనంద్ కాలేజీ ప్రొఫెసర్ సాయిబాబాను అరెస్టు చేశారు. ఐపీసీతో పాటు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం(యూఏపీఏ)సెక్షన్ల కింద ఆయనపై ఛార్జ్‌షీట్ నమోదు చేశారు. 2017 వరకు ఈ కేసు విచారించిన గడ్చిరోలి జిల్లా సెషన్స్‌కోర్టు సాయిబాబాతో పాటు మరో ఐదుగురికి జీవిత ఖైదు విధించింది. శిక్ష పడిన తర్వాత ఆయనను ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఉద్యోగం నుంచి తొలగించింది. సెషన్స్‌కోర్టు ఇచ్చిన జీవితఖైదు తీర్పుపై సాయిబాబా అప్పీల్‌కు వెళ్లగా యూఏపీఏ కేసులో ప్రొసీజర్‌ను పోలీసులు సరిగా పాటించలేదన్నా కారణంగా బాంబే హైకోర్టు 2022లోనే సాయిబాబాపై కేసును కొట్టివేసింది. కానీ వెంటనే మహారాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లగా అత్యున్నత కోర్టు సాయిబాబా విడుదలపై స్టే ఇచ్చింది. కేసును తిరిగి వినాలని బాంబే హైకోర్టుకే రిఫర్ చేసింది.



# దేశంలో ఆకలి కేకలు!

**ప్రపంచ సూచీలో 105వ స్థానంలో భారత్**

**సీరియస్ కేటగిరీలో దేశం పాక్, అఫ్ఘానిస్థాన్ వంటి 42 దేశాల సరసన చోటు**

**మన కంటే ఉత్తమ కేటగిరీలో బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్**

**ఆకలి సూచీలో 105వ స్థానంలో భారత్**

లండన్, అక్టోబరు 13: భారత్‌లో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. 2024–ప్రపంచ ఆకలి సూచీలో దేశం 105వ స్థానం దక్కించుకుని 'సీరియస్' కేటగిరీలో ఉండడం గమనార్హం. ఈ కేటగిరీలో మొత్తం 42 దేశాలు ఉండగా భారత్‌తోపాటు పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ వంటివి ఉన్నాయి. అదేవిధంగా పొరుగు దేశాలైన శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లు భారత్ కంటే మెరుగైన కేటగిరీలో ఉండడం విశేషం. తాజాగా అంతర్జాతీయ మానవతావాద సంస్థలు ప్రపంచ ఆకలి సూచీ(జీహెచ్‌ఐ)ని అంచనా వేశాయి. పోషకాహార లోపం, చిన్నపిల్లల మరణాలు వంటివి ఆధారంగా చేసుకుని మొత్తం 127 దేశాల్లో పరిస్థితిని వెల్లడించాయి. ఈ జాబితాలో భారత్ 105 స్థానం దక్కించుకుంది. "27.3 స్కోరుతో భారత్ ఆకలి స్థాయిలో సీరియస్ కేటగిరీలో ఉంది" అని నివేదిక పీఠికలోనే పేర్కొనడం గమనార్హం. దేశంలో 13.7న్న మంది ప్రజలు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడుతున్నారు.

## అమెరికా ఎన్నికల ప్రచారంలో తెలుగులో బ్యానర్లు

అమరావతి, అక్టోబరు 13 : అమెరికాలో తెలుగువారి ప్రాబల్యం పెరిగిపోతోంది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవంతో పాటు భారతీయ పండుగలకు అమెరికాలో సెలవులు ఇస్తున్నారు. అక్కడి వీధులకు భారతీయ ప్రముఖుల పేర్లు పెడుతున్నారు. తాజాగా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ తెలుగులో రాసి ఉన్న బ్యానర్లు అమెరికా వీధుల్లో దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచార హడావుడి నెలకొంది. ఈ నేపథ్యంలో డల్లాసలో 'సంస్కృతి, సన్మార్గం–దేశానికి ఆధారం' అని రాసి ఉన్న బ్యానర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అలాగే తమిళంలో రాసిన బ్యానర్లు కూడా కనిపిస్తున్నాయి. పై చదువుల కోసం అమెరికాకు వెళ్లి, అక్కడే ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడుతున్న తెలుగు వారి సంఖ్య యేటా పెరుగుతోంది. ఈ క్రమంలోనే అమెరికా రాజకీయాల్లో కూడా తెలుగువారు, భారతీయులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. భారత సంతతికి చెందినవారు అమెరికాలో సెనెటర్ల వంటి పదవుల నుంచి నేడు ఏకంగా ఆ దేశ అధ్యక్ష పదవికి పోటీ చేసే స్థాయికి ఎదిగారు. డెమొక్రాట్ల తరఫున భారత సంతతికి చెందిన కమలా హారిస్ అధ్యక్ష బరిలో ఉన్నారు.

# సొంతూరిలో సీఎం దసరా సంబరాలు

గ్రామంలోని మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న జమ్మి చెట్టు వద్దకు గ్రామస్తులతో కలిసి కాలినడకన బయలుదేరారు. మార్గమధ్యలో గ్రామస్తులను పేరుపేరునా పలకరిస్తూ.. ఆప్యాయంగా ముచ్చటిస్తూ జమ్మిచెట్టు వద్దకు చేరుకొని శమీ పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, అభిమానులు సీఎంతో సెల్ఫీలు, ఫొటోల కోసం పోటీ పడటంతో సుమారు 40 నిమిషాలపాటు వారితో ఫొటోలు దిగుతూ గ్రామస్తులను ఆనందంలో ముంచెత్తారు. పాలమూరు బిడ్డగా ఉమ్మడి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదని, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతానని చెప్పారు. విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వేగంగా నిర్ణయం తీసుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యేలు, అధికారులకు చెప్పారు. మరోసారి గ్రామానికి వచ్చి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానన్నారు. రాత్రి 8.30 గంటలకు రోడ్డు మార్గంలో కొడంగల్‌కు బయలుదేరారు. కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్లు లింగ్యానాయక్, స్యుదీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి స్వాగతం పలికారు. పూల మొక్కలు ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు సీఎంను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు మహ్మద్ యూసూఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు తదితరులు సీఎంను కలిశారు. పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి కొడంగల్‌కు వచ్చి ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ రహదారిపై వాహనాల వరద

వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పంతంగి టోల్‌గేటు వద్ద 16 గేట్లకుగాను 10 గేట్ల ద్వారా హైదరాబాద్ వైపు వాహనాలను పంపించారు. సాధారణ రోజుల్లో 30 నుంచి 35వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండంగా దసరా పండుగ నేపథ్యంలో 50వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించినట్లు టోల్‌గేట్ నిర్వాహకులు తెలిపారు.

**గూడూరు వద్ద కిలోమీటరుపైగా..**

బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద కిలోమీటరు పైగా వాహనాలు బారులు తీరాయి. కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ శివారులో ఉన్న టోల్‌ప్లాజా వద్ద వాహనాల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు అర కిలోమీటర్ మేర నాలుగు లేన్లతో బారులు తీరాయి. ఆదివారం 35 వేల నుంచి 40 వేల వాహనాలు రాకపోకలు సాగించాయని సిబ్బంది తెలిపారు. నార్కట్‌పల్లి–అద్దంకి రాష్ట్ర రహదారిపై ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామం వద్ద రాజీవ్ రాహదారిపై ఉన్న టోల్‌గేట్ వద్ద ఆదివారం కిలోమేటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద ఆదివారం సాయంత్రం సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వాహనాలు నిలిచిపోయాయి.

**ఖాళీగా హైదరాబాద్ రోడ్లు..**

హైదరాబాద్ నగరంలో నిత్యం ట్రాఫిక్ రద్దీతో నరకప్రాయంగా ఉండే రోడ్లన్నీ గత రెండు రోజులుగా వెలవెలబోయాయి. పట్నం, పల్లెకు వెళ్లడంతో హ్యాంగవుట్ స్పాట్స్ సహా అన్నీ కళతప్పాయి. శనివారమంతా పండుగ సంబరంతో అలిసిన నగర జనం, ఆదివారం ఆ అలసట తీర్చుకోవడానికి ఎక్కువగా ఇళ్లకే పరిమితమయ్యారు. వరుస సెలవులతో ఏపీ, తెలంగాణకు పెద్ద సంఖ్యలో నగరవాసులు తరలివెళ్లడంతో వారాంతంలో కూడా హొటళ్లు, రెస్టారెంట్లలో ఆక్యుపెన్సీ కూడా తగ్గింది. ఈ మధ్యకాలంలో నగరంలో ఇంత తక్కువ ట్రాఫిక్ రద్దీని తాము చూడలేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. అయితే, తెలంగాణ జిల్లాల నుంచి సాయంత్రం బయలు దేరిన నగరవాసులు అర్ధరాత్రి తరువాత ఇంటికి చేరుకోవడం కనిపించింది.

# వరద నిర్వహణలో స్టార్టప్‌లది కీలక పాత్ర

**వాటి సహకారంతోనే వేగంగా సహాయం: మంత్రి లోకేశ్**



అమరావతి, అక్టోబరు 13 : ఇటీవల వరదలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావమే చూపాయి. ఆ సమయంలో వరద నిర్వహణ, త్వరితగతిన సాయం అందించేందుకు స్టార్టప్‌లు ఎంతగానో ఉపయోగపడ్డాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. 'స్టార్టప్ ఆంధ్ర అనేది నినాదం కాదు.. పరిపాలనా విధానాన్ని మార్చేసే ప్రక్రియ..' అని ఆయ న ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వరద సహాయక చర్యల్లో స్టార్టప్‌లు, డీప్–టెక్ సాంకేతికతను ఏ విధంగా వినియోగించుకున్నామో వివరిస్తూ ఆదివారం ఆయన 'ఎక్స్'లో ఓ కథనాన్ని పోస్ట్ చేశారు. ఇటీవల వరదలతో ఇబ్బంది పడుతున్నప్పుడు రియల్ టైమ్‌లో సమస్యలు పరిష్కారానికి మార్గాలు అందించే స్టార్టప్‌లను ఆహ్వానించామని చెప్పారు. ఈ క్రమంలో సమస్యలను రికార్డు సమయంలోనే పరిష్కరించే స్టార్టప్‌ల సామర్థ్యాన్ని చూసి తామే ఆశ్చర్యపోయామని మంత్రి తెలిపారు.

# రానున్నది గ్రీన్ పవర్ యుగం

ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు ప్రాధాన్యం కల్పిస్తూ రూ.73 వేల కోట్లను వ్యవసాయ రంగానికి కేటాయించామని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో పామాయిల్ ఫ్యాక్టరీని అమ్మేందుకు కుట్ర జరిగిందని, ఆ చర్యలను తిప్పికొట్టి రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరించామని తెలిపారు. పామాయిల్ గెలల ధర పెంచేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, టన్నుకు రూ.20 వేలకు పైగా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రత్యేక చొరవతో దేశంలోనే ఆయిల్‌పామ్ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతమైన అశ్వారావుపేట పామాయిల్ తోటలతో పచ్చగా మారడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలోని రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13 వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా వికారాబాద్ జిల్లా మాలమహానాడు నూతన కమిటీ నీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా జిల్లా మాల మహానాడు నాయకులు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు బి రాజు రత్నం, జిల్లా సలహా దారులు కే అనంత,రాములు సోషల్ మీడియా నాయకులు ఎల్ శ్రీనివాస్, వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు వసంత్ కుమార్ యాదగిరి ప్రవీణ్ కుమార్ బి. యాదయ్య శంకరయ్య రాజు చెందు పోషయ్య విజయ్ ఈశ్వర్ సత్యయ్య వెంకట్ రాములు అనిల్ కుమార్ సురేష్ బి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన

### - మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



జనసముద్రం న్యూస్ అక్టోబర్12 దసరా పండుగ సందర్బంగా పరిగి నియోజకవర్గ ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు అధికారులకు, వార్త పత్రిక, మీడియా మిత్రులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విజయానికి చిహ్నాం విజయదశమి రోజు అందరికి అన్ని విషయాలలో విజయాలు చేకూరాలని ఆయన ఆకాంక్షిచారు. ప్రతి ఒక్కరూ ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతోను పాడిపంటల తో తులతుగాలని సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన విజదశమిని ప్రజలందరూ శాంతియుతంగా బంధుమిత్రులు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని పరిగి నియోజకవర్గ ప్రజలందరికి దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఎప్పుడు ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని భగవంతుడుని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## పొనకల్ పట్టణంలో ఘనంగా సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు నిర్వహించారు

### మూడు చోట్ల నిర్వహించిన షమ్మి పూజలు

### ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న తాజా మాజీ సర్పంచ్ :జక్కు భూమేష్



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13 ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం పొనకల్ పట్టణంలో సద్దుల బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గురువారం రోజున25 ఫీట్ల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అత్యధిక ప్రజల సమక్షంలో సద్దుల బతుకమ్మ పండగను నిర్వహించుకొని శు క్రవారం రోజున దసరా పండుగ ఉత్సవాలను కొరకు ప్రత్యేక శ్రద్ధలు తీసుకొని శనివారం దసరా పండుగను షమ్మి పూజలతో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని వినాయక్ నగర్' సబ్ స్టేషన్ పక్కన పాత పొనకల్ మూడు వాడలలో షమ్మి పూజ నిర్వహించారు ఈ ఉత్సవాలలో మండల మండల నాయకులు పార్టీలకు అతీతంగా ప్రత్యేక శ్రద్ధలతో బందోబస్తు ఏర్పాటు చేసి నిర్వహించారు. ఉత్సవాలలో ప్రజలు ఒకరికొకరు షమ్మి అందించుకొని అలై బలై తీసుకొని దసరా శు భాకాంక్షలు తెలుపుకొని సంతోషంగా పాల్గొన్నారు




## ముగిసిన దసరా క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ

జనసముద్రం న్యూస్ గాంధారి అక్టోబర్ 13

గాంధారి మండల కేంద్రంలో దసరా సందర్బంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు రాజులు ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా క్రికెట్ ట్రోఫీ ఆదివారం నాడు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతగా జి.రఘు జట్టు,రన్నర్ లైన్ ప్రశాంత్ జట్టు నిలిచాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్థానిక ఎస్సై ఆంజనేయులు ,ఆకుల శ్రీనివాస్ ,మామ్మాయి సంజీవ్ , ఏఎంసీ చైర్మెన్ పరమేష్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్ ,డైరెక్టర్లు సంగాని బాబా,బొమ్మని బాలు,వడ్ల ప్రకాష్, డా లక్ష్మణ్,గంగి సంతు తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.ఈ సందర్బంగా యువకులు రాజ్ కుమార్ మరియు తదితరులు మాట్లాడుతూ టోర్నమెంట్ స్పాన్సర్ గా ముందుకొచ్చి అందరిని ప్రోత్సహించిన తూర్పు రాజులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మరియు సుమారు 200 మంది యువకుల్ని ఒక్కతాటిపైకి తెచ్చి అందరు కలిసి మెలిసి ఉండేలా,క్రీడలు ఇతర కార్యక్రమాల్లో ఐక్యంగా పాల్గొనేలా చేసిన తూర్పు సజన్ రాజ్ యువకులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. టోర్నీ ఉత్తమ ప్లేయర్లుగా పీ.ఈ.టి అనిల్ కుమార్ సర్, సంతోష్ గౌడ్,లైన్ ప్రశాంత్ మరియు మని తేజ్నిలిచారు.

## యథేచ్ఛగా అక్రమ పార్కింగ్ చేస్తున్న భగవతి ట్రావెల్స్ బస్సులు

### (వాజ్పేయి నగర్ నడిరోడ్డుపై వాహనదారులకు, స్కూల్ విద్యార్థులకు, హెచ్ ఎమ్ డబ్ల్యూ యెస్ మరియు ప్రజలకు ఇబ్బందికరంగా పార్కింగ్ చేస్తున్న పట్టించుకోని అధికారులు మరియు ట్రాఫిక్ మల్కాజ్గిరి ట్రాఫిక్ సిఐ



137 డివిజన్ వినాయకనగర్లో గల వాజ్పేయి నగర్ కాలోనిలోని ముఖ్య ప్రధాన రహదారిలో ఉన్న హనుమాన్ గుడి యొక్క శుట్టర్లో భగవతి ట్రావెల్స్ అనే పేరుతో ప్రజ్ఞాపూర్ రాజు అనేవేక్తి హనుమాన్ గుడి ప్రక్కన ఖాళీ స్థలమైన ప్రాంగణంలో తన యొక్క ట్రావెల్స్ బస్సులను ఇష్టానుసారంగా అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడమే కాకుండా 120 ఫీట్ల వెడల్పు ఉన్న ఈ యొక్క హైవే రోడ్డుపై వాహనాలను ఎల్లవేళలా నిలపటం వలన అటు నేరెడీమేట్ నుంచి సఫల్గుడా వైపు ప్రయాణిస్తున్న ప్రజలకు ఇబ్బంది కరంగా ఉండటమే కాకుండా, ప్రమాదాలకు కూడా గురిఅవుతున్నామని వాహనదారులు తెలియజేశారు. ముఖ్యప్రదానంగా ఎటువంటి పనులకైనా వాజపేయి నగర్ నుంచి అటు మల్కాజిగిరి వైపు, ఇటు ఏ ఓ సి వైపు వెళ్లాలంటే వాజపేయి నగర్ (నేరేడుమెట్) రైల్వే స్టేషన్ తో పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిందే, అటువంటి రవాణా సంస్థను భగవతి ట్రావెల్స్ బస్సులు రవాణాలకు ఆంతర్యం కలిగించడమే కాకుండా ఇదేంటని ప్రజలు, బస్తి వాసులు ప్రశ్నిస్తే ఇష్టం ఉన్న వారికి ఫిర్యాదు చేసుకోపో అని ప్రశ్నించే వారిని భగవతి ట్రావెల్స్ యజమాని ప్రజ్ఞాపూర్ రాజు బెదిరించటమే కాకుండా బూతులు తీడుతున్నాడని వాహనాదారులు కలత చెందుతున్నారు. ఇప్పటికైనా మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్ ఎల్ ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి,137 డివిజన్ వినాయకనగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, నేరెడీమేట్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్, హనుమాన్ గుడి వారు వెంటనే భగవతి ట్రావెల్స్ యొక్క అక్రమ పార్కింగ్ బస్సులపై, యజమనిపై చర్యలు చేపట్టి వాహనదారులకు, స్కూల్, బస్తి మరియు ప్రజలకు తగు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో ఆయుధపూజ



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి పరిశ్రమలు వస్తు ఉత్పత్తి కేంద్రాలు విద్యుత్ శక్తి తో ఇంధనములతో పని చేయు యంత్రములు ఉన్నచోట పనిచేయువారు జాగ్రత్తలు పాటించవలనని డైరెక్టర్ కె శంకర్ అన్నారు. ఈరోజు దసరా పండుగ సందర్భంగా కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపురం లో జరిగిన ఆయుధ పూజ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి డాక్టర్ శంకర్ మాట్లాడారు. మనిషి తన మనుగడకు అవసరమైన పరికరాలను యంత్రాలను పవిత్రమైన వాటిగా భావిస్తాడని ,సాంప్రదాయం ప్రకారము మనము వాటిని పూజిస్తామని అన్నారు. జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని నియమ నిబంధనలు ప్రకారము సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలని ,తగిన శిక్షణ లేనిదే యంత్రాలను నడపరాదని, అనుభవం ఉన్న వారి దగ్గర జాగ్రత్తలు నేర్చుకోవాలని అన్నారు. ఏదేని ఒక పరికరమును యంత్రమును కొన్నప్పుడు మరియు వాడినప్పుడు ఆ ఉత్పత్తిదారుడు ఇచ్చిన కరపత్రాలను( డాక్యుమెంట్స్ )ఒకసారి చదువుకోవాలని అన్నారు .ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి ఇంద్రనీల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న యంత్రాలకు వాహనములకు పూజలు చేశారు .ఈ కార్యక్రమము కళాశాల ఆఫీస్ సూపరిండెంట్ మరియు ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. సిబ్బంది మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదరికంలో పుట్టి కష్టపడి చదివి ఓపెన్ క్యాటగిరిలో ఐదో ర్యాంక్ సాధించిన గంధం హరిప్రసాద్ యాదవ్



మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్: అక్టోబర్ 13 మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన గంధం హరి ప్రసాద్ ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాలలో ఓపెన్ క్యాటగిరిలో బయాలజికల్ సైన్స్ లో జిల్లాలో ఐదో ర్యాంకు సాధించారు ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో యువత ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గంధం హరి ప్రసాద్ మాట్లాడుతూ తండ్రి చనిపోయిన తల్లి కూలినాలి చేసి తనను చదివించిందని తాను కూడా ఇతర పనులకు వెళ్లి కష్టపడి చదువుకున్నానని అన్నారు యువత చెడు మార్గాలలో నడవకుండా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలన్నారు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నేటి యువత చెడు మార్గాలలో నడవకుండా పదిమందికి ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉద్యోగాల సంపాదించాలని అన్నారు డ్రగ్స్ గంజాయి మద్యపానం తదితర చెడు వ్యసనాలను దూరం చేసుకోవాలని అన్నారు యూత్ అధ్యక్షుడు గంధం నరేష్ మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని గుండె నిబ్బరంతో తండ్రి లేకపోయినా తల్లి వల్ల ప్రోత్సాహంతో గంధం హరి ప్రసాద్ చాలా కష్టపడి చదివి ఓపెన్ లో బయాలజికల్ సైన్స్ లో ఐదో ర్యాంకు సాధించి ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందు కు నడవాలన్నారు అలాగే గ్రామానికి చెందిన నెమ్మాది సైదులు ప్రవళిక సూరేపల్లి శ్రావణి డీఎస్సీలో ఎస్జీటీలు గా నియామకం కావడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షుడు గంధం నరేష్ పచ్చిపాల శ్రీకాంత్ గంధం చిన్న హరి పచ్చిపాల రవి లింగరాజు వినోద్ పవన్ సాయి వంశీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## యునెస్కో వ్యవస్థాపక విద్యా సదస్సులో ప్రసంగించిన డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి




జన సముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజూరాబాద్ :శనివారం రోజున ఉజ్బెకిస్తాన్లోని తాష్కెంట్ అల్ఫ్రాగానస్ యూనివర్శిటీలో జరిగిన యునెస్కో ఆసియా పసిఫిక్ వ్యవస్థాపక విద్యా సదస్సుల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజు రాబాద్ అధ్యాపకులు డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి భారత దేశం తరపున పాల్గొని ప్రసంగించారు. 21 వ శతాబ్దంలో యువత ఎదుర్కొంటున్న సంక్లిష్ట సవాళ్ళ ను అధిగమించే విద్యా విధానాల గురించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యవస్థాప కవిద్య కార్యక్రమాల గురించి, వాటి ఫలి తాల గురించి తెలియజేసారు. అనంతరం యువత భవిష్యత్తు కార్యాచరణ వ్యవస్థాపక విద్య ఆవశ్యకత, పాఠ్యప్రణాళిక రూపకల్పన, నూతన బోధన విధానాలు మొదలైన అంశాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో 40 దేశాల నుంచి 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను కలసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి

### - ఒకరినొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్న ఎమ్మెల్యేలు

జనసముద్రం న్యూస్ (ఖానాపూర్ నియోజకవర్గం) అక్టోబర్ 13 ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి గారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యేలు ఒకరినొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలసి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామిని శాలువాతో సత్కరించి దసరా శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న చిలువేరుసమ్మి గౌడ్

### - గడప గడపకు ప్రసాదం అందెలా పులిహార దాతగా చిలువేరు సమ్మి గౌడ్

### - 200 మంది మహిళా సోదరీ మణుల తో కలిసి దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న సమ్మిగౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13

మహబూబాబాద్ జిల్లాకేసముద్రం,అక్టోబర్ 13, న్యూస్ తెలంగాణ: కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీరన్న దేవుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి 10 వ సంవత్సర ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాభవాని మాతా కుంకుమార్చనపూజకు హాజరై 200 మంది మహిళా సోదరీమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్...అనంతరం అమ్మవారి నవరాత్రి ఉత్చవాళ్ళో అమ్మవారికి సమర్పించినటువంటి వస్త్రాలను,కుంకుమ భరణి ని, కలషమును డ్రా పద్ధతి లో తీసి డ్రా లో గెలుపొందిన విజేతలకు అందజేశారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు ఈ విధంగా మొక్కులు చెల్లించే అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానం లో ఉండే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా అమ్మవారి కుంకుమార్చన పూజలలో వీరితోపాటు ఉప్పరపల్లి వాస్తవ్యులు, భచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి దివ్య-శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జీజుల సందీప్, ఉపాధ్యక్షులు గోనె మోహన్ రెడ్డి, కోశాధికారి ఏర్పుల శ్రీనాథ్,సభ్యులు పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్మనబోయిన రంజిత్, సోమ మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వినయ్,యనాల అశోక్, రతన్,మెండే రాకేష్ మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు...



## గొల్ల కురుమల కులదైవం కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయం శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13

మహబూబాద్ మండల కేంద్రంలోని మాదాపురం గ్రామంలో యాదవ సంఘం కులస్తులు నూతనంగా నిర్మిస్తున్నటువంటి కొమరవెల్లి మల్లన్న దేవాలయ నూతన శంకుస్థాపన కార్యక్రమానికి ఆ యొక్క మాదాపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు వెళ్లి పాలకాయ కొట్టి ఆ దేవాలయ పనులనుప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అలాగే చెరువు కట్టె పక్కనే నుతంగా నిర్వహిస్తున్నటువంటి వయంబు గంగమ్మ దేవి ఆలయాన్ని సందర్శించరు ఈ కార్యక్రమంలో మాదాపురం గ్రామ మజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు యాదవ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు...



## పి ఎం కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ప్రభాకర్ గౌడ్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించినట్లు పి ఎం కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్ తెలిపారు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో గత పది రోజులుగా గ్రామస్థాయి క్రికెట్ పోటీలను గత పది రోజులుగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రోజున గెలుపొందిన క్రికెట్ టీం క్రీడాకారులకు నగదు తో పాటు ట్రోఫీలను పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అందజేశారు. మొదటి బహుమతి సాధించిన ఏజె లెవెన్ క్రికెట్ టీం కెప్టెన్ రెడ్డబోయిన అజయ్ కి 12000 వేల నగదు తో పాటు ట్రోఫీ నీ అందజేశారు. అదేవిధంగా రెండో బహుమతి ఈగల్ 11 క్రికెట్ టీం కెప్టెన్ బోయిని వినయ్ సభ్యులకు 8 వేల నగదు తో పాటు ట్రోఫీని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ,పల్లె సంపత్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మహబూబాబాద్ జిల్లా సాయుధ ధళా కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13



మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉత్సవాల్లో భాగంగా దుర్గ అమ్మవారి పటానికి మరియు శక్తికి రూపమైనటువంటి ఆయుధములకు ఆయుధ కర్మాగారం నందు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్., కుటుంబ సామెతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా పోలీసులుకు మరియు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపినారు. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. పండగను అందరు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ముఖ్యంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గ మాత విగ్రహాల నిమజ్జనంను కూడా ప్రశాంత వాతావరణలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు , ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్.ఐలు , సీఐలు ఎస్.ఐలు ఆర్.ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు..

# మన్యంలో నడయాడే రాముడు 'డా. కృష్ణ చైతన్యస్వామి'

**- పేద ప్రజల అభ్యన్నతికై "నృసింహా సేవా వాహిని' సంస్థ**

**- ఆధ్యాత్మిక, ఇతర సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న వైనం**

"సమస్య ఎక్కడుంటే అక్కడ తాను ప్రత్యక్షమదుతాడు... తన వంతు సహాయ సహకారాలు అందించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తాడు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడుతూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ప్రాముఖ్యతను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ప్రతి పల్లెకు చేరవేస్తూ ధర్మ వికాసానికి పూనుకుంటున్నాడు ఈ యువకుడు... వేద మంత్రలను ఔపోసన పట్టి... సమాజాన్ని నిశితంగా పరిశీలించి... తన చదువు, జ్ఞానం, సంపద పేద ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడాలని భావించి 'నృసింహావాహిని సేవా సంస్థను నెలకొల్పాడు. అనుక్షణం తన సంస్థ ద్వారా పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఏజన్సీ ప్రజల మన్ననలు పొందుతున్న 'డా. కృష్ణ చైతన్యస్వామి' గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం.."

జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 13 (భద్రాచలం): చెట్లు తమ తియ్యని పండ్లను తామే తినవు... మేఘములు తామువర్షించిన నీటి వల్ల పండిన పంట తాము ఆరగించవు... అలాగే సత్పురుషులు తమ జ్ఞానాన్ని, సంపదను, బలాన్నీ,శ్రమను ఇతరుల కొరకే ఉపయోగిస్తారు. సరిగ్గా ఈ కోవకే వస్తారు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలానికిచెందిన 'డా. కృష్ణ చైతన్య' స్వామి. తాను సంపాదించిన జ్ఞానం, వేద పాండిత్యంతో తన కుటుంబాన్ని పోషించుకుంటూతన బ్రతుకు తాను దర్జాగా బత్రకవచ్చు. కానీ తన జ్ఞానాన్ని, బలాన్ని, సంపదను, శ్రమను సమాజానికి అంకితంచేస్తున్నారు. భద్రాచలంలో 'సృషింహా సేవా వాహిని' సేవా సంస్థను నెలకొల్పి భద్రాద్రి ఖ్యాతిని నలుదిశలా చాటుతున్నారు..ఎన్నో ఆధ్మాతిక, ఇతర సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. పితృదేవతల కైంకర్యాలతో పాటు భారత సంస్కృతి, సాంప్రదాయాలను తుచ తప్పకుండా పాటిస్తూ, వాటిని ఆచరిస్తూ ఏజన్సీలోని మారుమూల పల్లెలకు సైతం విస్తరింపజేస్తున్నారు. వినాయక చవితి పండుగకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసి పండుగ విశిష్టతను తెలియజేస్తారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పట్టణాలతో పాటు మారుమూల పల్లెల్లో ఉన్న దేవాలయాలకుదూప, దీప, నైవేద్య సామాగ్రి పంపిణీ చేసి హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడుతున్నారు. గోమాతలకు ఆహారాన్ని అందిస్తుంటారు. పలు ఆలయాల్లో కుంకుమ పూజలు నిర్వహించి హిందూ ధర్మం వికసించేలా కృషి చేస్తూ మన మూలాలను పదిలంగా ఉంచుతున్నారు. ఒకరికొకరం సహకరించుకుంటే అన్యమత ప్రభావాన్ని అడ్డుకోవచ్చని, ధర్మానికికట్టుబడి ఉండే వారికి



చేయూతనివ్వాలని ప్రతి ఒక్కరికి చెబుతుంటారు 'డా. కృష్ణ చైతన్య స్వామి', ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు సాటి మనిషి కష్టాల్లో ఉంటే తనకు చేతనైన సాయం చేయడంలో ముందుంటారు. భద్రాచలం డివిజన్లోని ఎంతో మంది పేద ప్రజలు, ఆదివాసీ గిరిజనులకు సాయమందించి తన మంచి మనస్సును చాటుకుంటున్నారు.ప్రచారానికి, హంగూ, ఆర్భాటాలను ఇష్టపడని 'డా. కృష్ణ చైతన్య స్వామి' కరోనా సమయంలో ఎన్నో వేల మందికి 'నృసింహా సేవా వాహిని' సంస్థ ద్వారా అన్నదానం చేశారు. ఎంతో మంది పేద ప్రజలకు నిత్యావసరాలను అందజేసి వారి హృదయాలను గెలుచుకున్నారు. అలాగే 2022 సం?లో భద్రాచలంలో వచ్చిన గోదావరి వరదలకు భద్రాచలం పట్టణంతో పాటు డివిజన్లోని పలు గ్రామాలు, పినపాక నియోజకవర్గం సైతం ముంపునకు గురైంది. వరదల వలన నిరాశ్రయులైన ఎంతో మంది పేదలకు నిత్యాసరాలు, ఆహార సామాగ్రిని అందజేశారు. ఎక్కడ సమస్య ఏర్పడితే అక్కడనేనున్నారంటూ సాయమందిస్తూ గొప్ప మనస్సు చాటుకుంటున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఖమ్మంలో ఇటీవల వరదలు సంభవించిన సమయంలో సంస్థ తరపున అన్నదానాలు చేశారు. నిత్యావసరాలను సైతం అందజేసిముంపువాసులకు అండగా నిలిచారు. మున్ముందు ఏజన్సీ ప్రాంతంలో 'నృసింహా సేవా వాహిని' ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ దశదిన కార్యక్రమనికి హాజరై నివాళులు అర్పించిన మంత్రి వర్యులు

**సీతక్క,ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు,వెం నరేందర్ రెడ్డి,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13 మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలోటీపీసీసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ పెద్దకర్మకు హాజరై 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించినా శిశు సంక్షేమ శాఖ %ఽ% పంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్కముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వెం నరేందర్ రెడ్డిప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాం చందర్ నాయక్మహబూబాబాద్ పార్లమెంట్, సభ్యులు పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ శాసన సభ్యులు డా,,భూక్య మురళి నాయక్ డిసిసి అద్యక్షులు జెన్నరేడ్డీ భరత్ చందర్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి అర్బాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఘణపురపు అంజయ్య కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి గూడూరు మండలం పి ఏ సి ఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి కాకతీయ యూనివర్సిటీ పాలక మండల సభ్యులు బాలు చౌహన్కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడవరపు మోహన్ రావు కేసముద్రం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు బండారు వెంకన్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్నవార్డు కౌన్సిలర్ మర్నేనేనీ రఘు మిత్రపక్ష నాయకులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లిదార్ల శివరాజు గాయత్రి ఈ సందర్భంగా మంత్రివర్యులు సీతక్క,



ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వెం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అనునిత్యం పార్టీ గెలుపు కోసం పనిచేసి మహబూబాబాద్ నియోజకవర్గంలో ఏనలేని సేవలందించిన మా ఆత్మీయ సోదరుదు చుక్కలు ఉదయ్ చందర్ చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు,మేము వారి కుటుంబానికి ప్రాగడ సంతపం తెలియజేస్తూ, వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు వారి కుటుంబానికి ఎల్లవేళల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాట్లాడడం జరిగింది



జన సముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం గోధుమ కుంట గ్రామంలో అతి పవిత్రమైన 100 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన శ్రీ నాగ లింగేశ్వర స్వామి శివాలయంలోని జమ్మి చెట్టుకు శమీ పూజ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ ఆకిటి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ గారు వంగేటి సత్తిరెడ్డి చీర సురేష్, దోర్నాల ఆంజనేయులు గ్రామ పెద్దలు నాచారం యాదగిరి, వొంగేటి మహేందర్ రెడ్డి వంగేటి సత్తిరెడ్డి తాండూర్ దశరథ పుట్టా రమేష్ ఆకిటి కొండల్ రెడ్డి మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు ఇట్టి పూజ ప్రధాన అర్చకుడు శ్యామ్ గారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండా లని కోరుకుంటూ పూజ నిర్వహించడం జరిగినది



## పేదింటి బిడ్డలకు ఎంబిబిఎస్ లో సీటు సన్మానించిన అనపురం రమేశ్ గౌడ్.

(జన సముద్రం న్యూస్ సైదాపూర్ మండలం)డాక్టర్ పీవీ రంగారావు గురుకుల పాఠశాల వంగర లో చదువుకున్న బీమదేవరపల్లి మండలం కొప్పుర్ గ్రామ గుడికందుల రజిత తిరుపతి ల కూతురు గుడికందుల మేఘనకు ఆదిలాబాద్ జిల్లా లో ప్రభుత్వ ఎంబిబిఎస్ మెడికల్ వచ్చింది,సైదాపూర్ మండలం రాయికల్ తండ గ్రామానికి చెందిన బానోతు రమేశ్,మమతల రెండవ కూతురు బానోతు శృతిక కు కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది.ఈ సందర్భంగా డాక్టర్ పీవీ రంగారావు గురుకుల బాలికల పాఠశాల మాజీ చైర్మన్ అనపురం రమేశ్ గౌడ్ గుడికందుల మేఘన, బానోతు శృతికలను ఆదివారం శాలువాలతో సన్మానించి స్వీటు తినిపించారు.అనపురం రమేశ్ గౌడ్ మాట్లాడుతూ...పేదింటి బిడ్డలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం ఆనందంగా ఉందని,వారి తల్లిదండ్రుల శ్రమకు తగ్గ ఫలితం చూపించారని భవిష్యత్తులో వైద్య విద్యలో పిజి లు చేసి పేద కుటుంబాలకు ఆరోగ్య విషయాల్లో సహాయపడాలని సలహాలు సూచనలు చేసి మేఘన,శృతిక లతో పాటు వారి తల్లిదండ్రులకు,వారికి విద్యనందించిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ గాంధీనగర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అనపురం శ్రీనివాస్ గౌడ్,బానోతు రమేశ్, గుడికందుల తిరుపతి, అనపురం సుజాతలు ఉన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఈక నరేష్.



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా గంగారాం మండలం బావురుగొండ గ్రామానికి చెందిన ఈక నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈక నరేష్ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ తెలంగాణ రాష్ట్రంలోనూ మహబూబాబాద్ జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేస్తాను త్వరలో రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు అన్ని మండలలో మండల కమిటీలను ఏర్పాటు చేస్తాను అన్నారు



## రాంపూర్ లో ఘనంగా దసరా ఉత్సవాలు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి హుజురాబాద్: మండలం లోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తదయా నగర్ కాలనీ బతుకమ్మ ప్రాంగణంలో పురోహితులు వేముల సురేందర్ జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు .అనంతరం జమ్మి ఆకు బంగారంలా పలువురికి పంచి అలై బలై తీసుకున్నారు అనంతరం రావణాసురుని వధ జరిగింది .కార్యక్రమంలో కాలనీ మహిళలు పురుషులు చిన్నారులు పెద్దలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను కారోబార్ ను ఆశ వర్కర్ ను స్టేజి పై కి ఆహ్వానించి వారికి యూత్ సభ్యులు శాలువాతో సత్కరించారు .కారోబార్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో రెండు డబ్బాలు గ్రామపంచాయతీ ఇవ్వడం జరిగింది. అందులో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి విధిగా ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందచేయాలని కోరారు. ఇండ్లలో చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా విధిగా గ్రామపంచాయతీ ట్రక్టర్ కి ఇవ్వండి మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి దోమలు రాకుండా కుండీలలో డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని కోరారు

## ధర్మారం మండలంలో భూమి ఆన్లైన్లో , రికార్డుల్లో కాదు

### మోఖాపై ఎవరు ఉంటే వారిదే ?

### 3 ఎకరాల కబ్జాపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు...ఫలితం శూన్యం



జనసముద్రం న్యూస్ :అక్టోబర్ 13 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

అన్యక్రాంతం (కబ్జా) అయిన మా భూమి 3 ఎకరాల అసైన్డ్ (ప్రభుత్వ ) వారు ఇచ్చిన భూమిని మా గ్రామంలోని కొందరు రైతులు కబ్జా చేశారని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన పులి నల్ల కొండయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండలం , మల్లాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 280/3 లో ప్రభుత్వం వారు 35 సంవత్సరాల క్రితం పులి నల్ల కొండయ్య కు 3 ఎకరాల అసైన్డ్ (ప్రభుత్వ) భూమిని ఇచ్చారని అట్టి భూమిని 15 సంవత్సరాలు సాగు చేసి ఉలువలు , నువ్వులు , పెసర్లు పండించానని ఆ తర్వాత వారి భార్యకు కిడ్నీలు , షుగర్ , బిపి ఆరోగ్య సమస్యల కారణంగా సంవత్సరాలకు కొద్ది హాస్పిటల్స్ చుట్టూ తిరగడం కారణంగా వారి 3 ఎకరాల భూమిని వారి మరదలు పులి వీరమ్మ కు ఏమైనా పంటలు పండించుకోమని చెప్పడంతో వారు సాగు చేసుకున్నారు. కొన్ని సంవత్సరాల తర్వాత పులి వీరమ్మ వారి భర్త ఇద్దరు చనిపోవడంతో పులి నల్ల కొండయ్య సాగు చేసుకోమని ఇచ్చిన 3 ఎకరాల భూమిని గ్రామంలోని కొందరు కబ్జా చేశారని తనకు గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఇచ్చిన పాత పట్టా పాస్ పుస్తకం ఉందని , ప్రస్తుతం ధరణిలో కూడా తన పేరు మీద 3 ఎకరాల భూమి చూపిస్తుందని కబ్జా చేసిన వారు పహానిల్లో, మోఖా పై మాత్రమే ఉన్నారని మా భూమి కబ్జా కు గురైందని న్యాయం చేయండని ధర్మారం మండలం రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించిన కబ్జా చేసిన మోఖా పై ఉన్న రైతులకే సపోర్ట్ చేస్తున్నారని పాత పట్టా పాస్ పుస్తకం , ధరణి ఆన్లైన్ లో ఉన్న మాకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైనా ప్రభుత్వం వారు ఇచ్చిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం, కబ్జాకు గురైన సందర్భంలో పిఓటి చట్టం 1977 ప్రకారం అట్టి కబ్జా గురైన భూమిపై నోటీసులు జారీ చేసి ఆ భూమిని రెవెన్యూ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వం వారు ఇచ్చిన మొదటి వ్యక్తికి అట్టి భూమిని అప్పగించడం జరుగాలి.లేనిచో ప్రభుత్వం ప్రయోజనాల దృష్ట్యా ఆ భూమిని ఉపయోగించాలి. కానీ ఈ ధర్మారం మండలం రెవెన్యూ అధికారులు కబ్జా చేసిన వారికే వంత పాడుతున్నారని ప్రభుత్వం ఏదైతే భూమి లేని నిరుపేదలకు భూమి ఉండాలని ఆశయంతో నిరుపేదలకు ఇచ్చిన భూమిని అన్యాక్రాంతం , కబ్జాకు గురైన సందర్భంలో రెవెన్యూ అధికారులు పరిరక్షించడం లేదని ఇలా అయితే ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ ? నిజమైన లబ్ధిదారులు ప్రభుత్వం వారు ఇచ్చిన భూమిని కబ్జా కోరల్లో కోల్పోవాల్సిందేనా ? నిరక్షరాస్యులైన రైతుల పరిస్థితి ఇంతేనా ? రెవెన్యూ అధికారులు చట్టం ప్రకారం పని చేయరా ? అని పులి నల్ల కొండయ్య బాధతో వాపోయారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మరణం విప్లవోద్యమానికి తీరనిలోటు.

### - రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13

మహబూబాబాద్ పట్టణ పరిధిలో పౌరహక్కుల నేత,విప్లవ మేధావి ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమానికి తీరని లోటని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్నఅన్నారు.ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలువేసి నివాళి అర్పించిన అనంతరం వారు మాట్లాడారు.ప్రొఫెసర్ సాయిబాబాను మతోన్మాద మోడీ ప్రభుత్వం ఏడు సంవత్సరాలకు పైగా మహారాష్ట్ర జైలులో నిర్బంధించిందని అన్నారు. 90శాతం అంగ వికలాంగుడైన సాయిబాబాకు కనీసం వైద్య సదుపాయం కూడా కల్పించ కుండా మానసిక,శారీరక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.ఇటీవల జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తాను ఏర్పాటుచేసిన ఆత్మీయుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ తనశక్తి మేరకు వ్యవస్థ మార్పునకు కృషి చేస్తానని అన్నారని గుర్తు చేశారు. సాయిబాబా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం గుండె పోటుతో మరణించారని అన్నారు.సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు .సాయిబాబా మృతికి ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషుల కు సానుభూతిని తెలియజేశారు. దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు, మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సాయిబాబా కి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళ మౌతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయ కులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ ఎండి జబ్బర్ యాకయ్య గుండెల కృష్ణ తదితరులుపాల్గొన్నారు. హలవత్ లింగన్న సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి.



## చిన్నకోడూరు మండలంలో ఘనంగా నిర్వహించిన దసరా ఉత్సవాలు

జన సముద్రం విలేకరి చిన్నకోడూరు మండలం అక్టోబర్ 12

చిన్నకోడూరు మండలంలోని పలు గ్రామాలలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. దుర్గా పూజకు సంబంధించినటువంటి ఉత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం షమీ పూజలో పాల్గొని, పాలపిట్టను దర్శించుకుని పునీతులయ్యారు. ప్రతి గ్రామంలో జరిగినటువంటి ఈ ఉత్సవాలలో పెద్దలు,పిల్లలు, స్త్రీలు అందరూ కూడా పాల్గొని, ఉత్సాహంగా ఇంటింటికి (బంగారాన్ని)షమీ వృక్షం యొక్క ఆకులు, పంచుతూ పెద్దల దీవెనలు పొందారు. ఈరోజు ముఖ్యంగా “శనివారం రోజు - దసరా పండుగ “ రావడం చాలా శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. అర్జునుడు ఇదే రోజు, శనివారం రోజు శమీ వృక్షంపై దాచి ఉంచినటువంటి ఆస్త్రం లన్నింటిని తీసుకొని, శని పూజ నిర్వహించి, శమీ వృక్షం పై నుండి అస్త్రములను తీసుకెళ్లి యుద్ధంలో పాల్గొన్నాడని నానుడి. అతని యుద్ధంలో జయాన్ని పొందిన తర్వాత మళ్లీ షమీ వృక్షం వద్దకు వచ్చి పూజ నిర్వహించి దుర్గామాత పూజ చేశాడని అంటారు. భారతదేశమంతా జరుపుకునే ఈ పండుగను ఎంతో నిష్టతో, “ఆయుధ పూజ లేదా దుర్గా పూజ లేదా శని పూజగా అందరూ ఒక్కొక్క విధానంలో పూజలు నిర్వహిస్తారు. ఈరోజు అర్జునుడు కురుక్షేత్ర యుద్ధంలో విజయం సాధించిన రోజు కాబట్టి విజయదశమి గా భావిస్తారని ఆచారం. అంతేకాకుండా కాళీమాత, మహిషాసురుడనే రాక్షసుడిని వధించి, అతని బాధల నుండి ప్రజలకు విముక్తి చేయించిందని భావిస్తారు. ఈరోజు ప్రజలకు అన్ని రకాలుగా విజయాన్ని భగవంతుడు ప్రసాదిస్తాడని అందుకే భారతదేశంలోని హిందువులే గాక, ఆసియా ఖండంలోని ఇతర దేశాలలోని హిందువులు కూడా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

# ఘనంగా ముగిసిన శరన్నవరాత్రి మహోత్సవాలు, బయ్యనగూడెంలో బోనాలతో ఊరేగింపు చేసిన భక్తులు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 13,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెంలో గ్రామంలో బోనాలతో ర్యాలీగా వెళుతున్న మహిళ భక్తులు, కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెంలో రాజరాజేశ్వరి దేవి అలంకరణతో కనకదుర్గమ్మ,కొయ్యలగూడెం శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయం వద్ద నిర్వహించిన ప్రసాదం లడ్డువేలంలో లడ్డూను దక్కించుకున్న యువతకి అందజేస్తున్న పాలకవర్గ సభ్యులు. కొయ్యలగూడెం దసరా మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. నవరాత్రుల సందర్భంగా వివిధ రూపాలతో అలంకరింపబడి పూజలు అందు కున్న కనకదుర్గమ్మను విజయదశమి సందర్భంగా రాజరాజేశ్వరి అలంకరణతో ఆలయాలలో భక్తులు పూజించారు. కొయ్యలగూడెం, నరసన్నపాలెం, వై జంక్షన్, బయ్యన గూడెం, కన్నాపురం, రాజవరం, పొంగుటూరు, ఎర్రంపేట, అచ్యుతాపురం లలో కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలతో ప్రారంభమై సాయంత్రం కలస పూజతో ఉత్సవాలు ముగిసాయి. అమ్మవారికి ప్రసాదంగా సమర్పించిన లడ్డుని 18 వేల రూపాయలకు విగ్గిన శ్రీజా నాయుడు దక్కించుకు న్నారు. కొయ్యల గూడెంలోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద సోమవారం మధ్యాహ్నం మహా అన్న సమారాధన నిర్వహించనున్నారు. కాగా బయన గూడెం గ్రామంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బోనాల జాతర కార్యక్రమాన్ని విజయద శమి సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండువేల మందికి పైగా మహిళలు బోనాలను శిరస్సులపై పెట్టుకుని పెద్ద రామాలయం నుండి సరిపల్లి రోడ్డు లోని శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.



## కొయ్యలగూడెం పరింపూడి పంచాయతీలో రహదారుల ఆక్రమణలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 13,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, పరింపూడి పంచాయతీ, వడ్డీల పేటకు వెళ్లే వీధి ఆక్రమణకు గురి అయిన దృశ్యం, గవర్నమెంట్ హాస్పటల్ వీధి, టీటీడీ కల్యాణ మండపం వీధి, తొమ్మిదో వార్డు స్కూలు వీధులు ఆక్రమణలకు గురి అయిన ఫోటోలు, వీధులు ఆక్రమణలకు గురి అవుతున్నాయి అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. దీంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామంలోని అంతర్గత రోడ్లు కూడా ట్రాఫిక్ కి గురి అవుతుండడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. ఏకంగా పాత పరింపూడి కార్యాలయం వీధి ఆక్రమణలకు గురి అయినా పాలకవర్గ సభ్యులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ కల్యాణ మండపం మొదలుకొని యూనియన్ బ్యాంక్ వరకు ఉన్న వీధులు ఆక్రమణలకు గురి కావడంతో ఆయా ప్రాంతాలలో నూతనంగా ఇళ్ళు నిర్మించుకుంటున్న వారికి మెటీరియల్ వెళ్లే మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. దీనిపై పంచాయతీకి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది అని వారు ఆవేదన చెందారు. స్కూల్ బస్సులు రోడ్లలోకి రావడానికి వీలు లేకపోవడంతో మెయిన్ రోడ్డుపై విద్యార్థులను నిలబెట్టాల్సి వస్తుందని దీంతో ఒక్కోసారి వాహనాల దూకుడుకి భయపడాల్సి వస్తుందని తల్లితండ్రులు ఆవేదన చెందుతున్నారు. చిన్నపాటి ఫంక్షన్లను కూడా ఇళ్ల వద్ద చేసుకోలేకపోతున్నామని కాస్త కూస్తో స్థితిమంతులు ఫంక్షన్ హాళ్ళు ఆశ్రయిస్తుంటే తామ మాత్రం ఏ విధమైన వేడుకలు నిర్వహించు కోలేకపోతున్నామని వడ్డీల పేటకు చెందిన ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ రికార్డుల ప్రకారం ఆరు నుంచి ఎనిమిది గజాల వెడల్పు కలిగినటువంటి రోడ్లు ఆక్రమణలతో నాలుగు గజాల వరకు కుదించుకుపోయాయని



ఆరోపిస్తున్నారు. అత్యవసర సమయంలో 108 వాహనాలు వీధులలోకి రాకపోవడంతో గర్భిణీ స్త్రీలను బైకులపై హైవే మీదకు తీసుకువచ్చి అత్యవసర వాహనాలను ఎక్కించాల్సి వస్తోందంటూ తమ బాధలు వ్యక్తం చేశారు. పంచాయతీ దీనిపై స్పందించి రోడ్ల ఆక్రమణలు తొలగించాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు: జాజుల లింగం గౌడ్..



జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే 60 రోజుల్లో సమగ్ర కులగణన చేపట్టాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 ను జారీ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి 60 రోజుల్లోనే కులగణన చేపట్టడానికి ప్లానింగ్ డిపార్ట్మెంట్ను ఎంచుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఇది బీసీల పోరాట విజయంగా భావిస్తున్నామన్నారు.సమగ్ర కులగననకు జీవో విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి సమస్త బీసీ సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సాయి మందిరంలో ఘనంగా పుణ్య తిథి వేడుకలు



జనసంద్రం న్యూస్ అక్టోబర్ 13 (భద్రాచలం)

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో విజయదశమి రోజున శ్రీ షిరిడి సాయిబాబా వారి పుణ్యతిది ( బాబా వారు మహాసమాధి చెందిన రోజు) పురస్కరించుకొని ఉదయం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణాభరణాలు దరింపచేసి హారతి పాడారు. శ్రీ షిరిడి సాయిబాబా వారు విజయదశమి పర్వదినాన సమాధి చెందిన రోజు అయినందున భద్రాచలం బాబా ఆలయంలో పుష్పాలతో బాబా వారి సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులు బాబా వారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం చిత్తజల్లు నాగ రమేష్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల సుబ్రహ్మణ్యం కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, అబ్బినేని శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 13

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సలార్ తండ పక్కనే ఉన్నటువంటి ఆర్,సి కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు పుప్పాల కమలేందర్%ఙ%శ్రీవల్లి వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అలాగే గూడూర్ నెల్లికుదురు కేసముద్రం ఇనుగుర్తి మహబూబాబాద్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్ల సీనియర్ నాయకులు మండలాల మాజీ జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు మార్కెట్ వైస్ చైర్మన్లు చైర్మన్లు అలాగే బంధుమిత్రులు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు...



## దసరాలో కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు జమ్మి ఆకు ఇచ్చి ఒకరికొకరు అలిగినం చేసుకొని శుభాకాంక్షలు

చిగురుమామిడి(జన సముద్రం న్యూస్ ప్రతినిధి):

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ 2004-2005వ పదవ తరగతి పూర్వ విద్యార్థులు విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని స్వగ్రామానికి వచ్చిన చిన్ననాటి స్నేహితులు అంతా ఒకచోట కలుసుకున్నారు. జమ్మి ఆకు చేతిలో పెట్టి ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వృత్తి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఉద్యోగాలు చేస్తూ బిజీ బిజీ గడుపుతున్న వీరు చాలా రోజుల తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెంబర్ వేసుకొని హ్యాపీగా గడిపారు. భవిష్యత్తులో 2004-05 పదవ తరగతి బ్యాచ్ పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని పలువురు సూచించారు.

## లక్కిరెడ్డిపల్లి మండలంలో సోమవారం జరగబోయే పల్లె పండుగ కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రి మండిపల్లి యనమల మదన్మోహన్

లక్కరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలో వివిధ గ్రామాలకు కూటమి ప్రభుత్వంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ, గ్రామ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అక్టోబర్ 14, సోమవారం నుండి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్ణయించి మండలంలో వివిధ గ్రామాలలో మంత్రి మండిపల్లి పర్యటించనున్నాడు అని ప్రజలు టిడిపి కార్యకర్తలు మండిపల్లి అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీటీసీ మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ కోరారు మండలంలోని గ్రామాలలో మంత్రి మండిపల్లి కార్యక్రమాలు మ.1:00 గం.లకు పందిళ్ళపల్లి గ్రామం ప్రజా సమస్యల పైన కార్యకర్తల మీటింగ్ మ.1:30 గం.లకు కుర్నూతల వడ్డెపల్లి సర్వసభ్య సమావేశంమ.2:00 గం.లకు దేవళంపల్లి, కస్తూరిరాజుగారిపల్లి గ్రామం, అధికారులతో ముఖాముఖిమ.2:30 గం.లకు లక్కిరెడ్డిపల్లి టౌన్ లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం, మొదలగు కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశాడు



## కారంపూడి నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన బాణావత్ సరస్వతీ భాయ్ బాలు నాయక్

జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 13.

పట్టణ నూతన సర్పంచి గా బాణావత్ సరస్వతీ భాయ్ బాలు నాయక్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వాసవి సేవాదళ్ కమిటీ, వాసవి క్లబ్ మరియు మిత్ర బృందం వెళ్లి సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, చిరు సత్కారం చేయడం జరిగినది.



## టిడిపి యాప్ టాప్ టెన్ లో నిలిచిన మండ్ల రామాంజనేయులు

## - త్వరలో లోకేష్ బాబు గారిని వ్యక్తిగతంగా కలిసే అవకాశం

టిడిపి యాప్ ను వినియోగిస్తూ కంటెంట్ ను ప్రజలకు వాట్సప్ గ్రూపు, ఫేస్బుక్ ట్విట్టర్... సోషల్ మీడియా చేరవేస్తూ మన టిడిపి యాప్ లెవెల్ టెన్ లో (591255 )(ఐదు లక్షల తోబై ఒక్కవేయ్యి రెండు వందల యాభై ఐదు) నిలిచాడు. అందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిని పర్సనల్ గా కలుసుకునే అవకాశం ఉంటుందని రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా రామాంజ నేయులు మాట్లా డుతూ... పార్టీ బలోపేతానికి చాలా సంవత్సరాల నుండి పని చేస్తున్నానని మండల పార్టీ కార్యదర్శిగా, ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత కార్యదర్శి గా,జిల్లా యువత ఉపాధ్యక్షులుగా, పని చేశానని, ప్రస్తుతం స్టేట్ బీసీ సాధికార కమిటీ సభ్యుడిగా మండల ఐటీడీపీ ఛాంపియన్ గా పని చేస్తున్నాని.. పార్టీ బలోపేతంలో భాగంలో మని టిడిపి యాప్ లో కూడా పనిచేస్తున్నానని తెలిపారు.



## కాణిపాకం వినాయక స్వామి వారిని దర్శించుకున్న.... రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 13

ఉదయం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు కాణిపాకం శ్రీ వినాయక స్వామి వారి దర్శనం వచ్చిన సందర్బంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రతేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేదంపండితులు ఆశీర్వదించారు, తదుపరి స్ధానిక తెలుగుదేశం నాయకులు తరుగు మహేష్ గారి ఆధ్వర్యంలో స్వామి వారి చిత్రం అందజేసి ఘజ మాలవేసి శాలువా కప్పి ఘన సన్మానం చేశారులి.



## మతుకుమల్లి (బోడు మీద) లో ఘనంగా జరిగిన బతకమ్మ ఊరేగింపు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం.

లోని మతుకుమల్లి గ్రామంలో విజయదశమి సందర్భంగా, నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి బతకమ్మను ఏర్పాటు చేశారు. చివరి రోజైన శనివారం రాత్రి బతుకమ్మ ను జల్ది లో కలిపే ముందు గ్రామంలో ఊరేగించారు. అనంతరం బతుకమ్మలను జల్ది లో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరమాల చంద్రయ్య , భవనం పార్ధసారధి రెడ్డి , బత్తుల తిరుపతమ్మ నరమాల చిన్న వెంకటేశ్వర్లు మరియు పలువురు గ్రామస్తులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బాణావత్ సరస్వతి బాయ్

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

మండలంలోని కారంపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్ గా బాణావత్ సరస్వతి భాయ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సరస్వతి భాయ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని, ముఖ్యంగా మంచినీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ మండలంలోని నాయకులందరినీ కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మునుగోటీ సత్యం, బాణావత్ బాలు నాయక్, కటికల బాలకృష్ణ, రమావత్ నాగుల్ నాయక్, తండా మస్తాన్ జానీ, గోరంట్ల నాగేశ్వరరావు, షేక్ మోదిన షా ,ఎస్ పి ఆర్ కృష్ణ, నాగవరపు రాముడు, ఆశం నరసింహారెడ్డి, జక్కా వీరయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## కుట్టు శిక్షణ మరియు ఉపాధి మరియు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ ప్రధాన కేంద్రం ప్రారంభం

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, అక్టోబర్ 13.

ప్రారంభకులు జాతీయ గౌరవ అధ్యక్షులు

ఎదల్ల .అరుణ రెడ్డి ఆంధ్రప్రదేశ్ జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె ప్రధాన కూడలి ప్రక్కన కుట్టు శిక్షణ ప్రధాన కేంద్రాన్ని ప్రారంభించారు. వివరాలలోకి వెళితే జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165/11 వారి అనుబంధ సేవా ట్రస్టులు ఉమెన్స్ ట్రైవ్ ఏపీ సేవా ట్రస్ట్ మరియు మహిళా శక్తి ఆర్గనైజేషన్ జాతీయ సేవా ట్రస్ట్ మరియు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సేవా ట్రస్ట్ మరియు ఏపీ పి టి డి డి ఇ ఏ అనుబంధ ట్రస్టుల కలయిక ద్వారా నాదెండ్ల చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ మరియు బోటిక్ ప్రధాన కేంద్రాన్ని ప్రారంభించిన మహిళా శక్తి ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ఎదల్ల అరుణ రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక మీడియా బృందంతో మాట్లాడుతూ జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్టు ద్వారా ప్రారంభించిన నాదెండ్ల చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ నందు ఉత్తమమైన 72 రకాల కత్తిరింపు మోడల్స్ తో కూడిన ట్రైనింగ్ ప్రత్యేక అనుభవిజ్ఞులైన మహిళ ట్రైనర్ల చే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ శిక్షణా సమయమునందు సేవా ట్రస్ట్ వారు అందిస్తున్న ఉత్తమ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా టైలరింగ్ కుట్టు మిషన్ మరియు ఎన్నో రకాలుగా ఉపయోగకరమైన ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉచితంగా ఇవ్వబడును శిక్షణ సమయమునందు సేవా కార్యక్రమాలలో భాగంగా



ఆనంద నిలయము నందు శాశ్వత నిత్య అన్నదానం కొరకు అతి తక్కువ 30% పీజు శిక్షణ పొందు వారు చెల్లించవలెను. శిక్షణ పొందేవారు వారి సొంత ఖర్చుతో యూనిఫామ్ ధరించి శిక్షణకు హాజరు కావలెను. శిక్షణా కేంద్రం నందు అతి తక్కువ ధరకు టైలరింగ్ మిషన్లు కంపెనీ వారి ప్రత్యేక ఆఫర్ ద్వారా అమ్మబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9014184279, 9703105755, 9030068619, 8501005384, 8688069374.

## కదిరి నుంచి తలుపుల మీదుగా ఎర్రగుడి, నాగలగుట్లపల్లి, లక్కిరెడ్డిపల్లి రాయచోటికి నూతన ఆర్టిసి బస్సు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం నందు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో కదిరి నుండి రాయచోటికి నూతన బస్సు ఏర్పాటు చేయడం జరిగినది కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం కదిరిలో 7 గంటలకు బయలుదేరి తలుపుల 7.45 తలుపుల మీదుగా పెద్దన్నవారిపల్లి, ఎర్రగుడి తండా ,రాశి పల్లి,కుప్పం,మీదుగా నాగుల గుట్లపల్లి, లక్కిరెడ్డిపల్లి మీదుగా రాయచోటికి 10.15 ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటుంది. రాయచోటి నుండి10.30 తిరుగు ప్రయాణం రాయచోటి లక్కిరెడ్డిపల్లి, నాగులగుట్లపల్లి, ఎర్రగుడి తండా, కుప్పం రాజు పల్లి, పెద్దన్నవారిపల్లి మీదుగా తలుపుల 12.30 చేరుకుంటుంది. తలుపుల నుండి కదిరికి 1.45 చేరుకుంటుంది. కదిరి నుంచి 2 గంటలకు తలుపుల కు 2.45 చేరుకుంటుంది. తలుపుల నుంచి పెద్దన్నవారిపల్లి ఎర్రగుడి తండా, రాశి వారి పల్లి, కుప్పంరాజుపల్లి , నాగులగుట్లపల్లి లక్కిరెడ్డిపల్లి మీదుగా రాయచోటికి 5 గంటలకు చేరుకుంటుంది. రాయచోటి నుంచి 5.30 లక్కిరెడ్డిపల్లి, నాలుగుట్లపల్లి, ఎర్రగుడి తండా, పెద్దన్నవారిపల్లి తలుపుల కు 8 గంటలకు చేరుకొని అక్కడి నుంచి కదిరికి 8.45 కదిరి ఆర్టీసీ బస్టాండ్ కు గమ్యానికి చేరుకుంటుంది. . కదిరి డిపో నుంచి తలుపుల మీదుగా రాయచోటి వెళ్లే ఆర్టీసీ బస్సు ను ప్రయాణికులు ఆదరించి సహకరించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడి సురక్షితంగా గమ్యానికి చేరుకోగలరు.




## హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జి. ఎన్ సాయిబాబా కు ఘన నివాళులు

### పీడిత ప్రజల పక్షపాతి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబాకు జోహార్లు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి ప్రజాసామిక ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని, ఏ.ఐ.పిఆర్.ఎఫ్ కన్వీనర్ గా ఉంటూనే, తెలంగాణ ఉద్యమం న్యాయ బద్ధమైనదని, ఉద్యమాన్ని బలపరిచిన వ్యక్తి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా...ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఉంటూనే, మెరుగైన సమాజం కోసం, ప్రజాస్వామ్యతమైన భవిష్యత్తు కోసం ,సమ సమాజాన్ని కలలుగన్నాడు.ఆదివాసుల మీద ,దళితుల మీద, పేదల మీద, జరుగుతున్న దోపిడీని అణచివేతని వ్యతిరేకించాడు, అడవిలోని ఖనిజ బనుల దోపిడి కోసం జరుగుతున్న ఆపరేషన్ గ్రీన్ హంట్ ను వ్యతిరేకించాడు...ఈ ప్రతిఘటనను సహించని ప్రభుత్వం, అతడికి మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయి అనే బూటకపు కేసులో ఇరికించి, పది సంవత్సరాలపాటు క్రూరమైన నిర్బంధాన్ని ప్రయోగించి అండాసెల్ లో బంధించారు.ఉద్యోగంలో నుంచి తొలగించారు. నేరం నిరూపణ కాకున్నా, విచారణనే శిక్షగా మలిచారు. 90 శాతం వికలాంగుడు అనే జాలి, దయ కూడా లేకుండా, అతనికి అవసరమైన మందులను కూడా జైల్లో అందకుండా చేశారు. 2015లో అరెస్టు కావడానికి ముందు ఆరోగ్యంగా ఉన్న సాయిబాబా జైల్లోకి వెళ్లాక, రోజుకు 26 టాబ్లెట్స్ వేసుకునే పరిస్థితిలోకి వచ్చాడు, రెండుసార్లు కోవిడ్ బారిన, ఇంకొకసారి స్వైన్ ఫ్లూ బారిన పడ్డాడు. అయినా గాని అతని పట్ల పాలకుల ధోరణి మారలేదు.స్వయంగా కాలకృత్యాలు కూడా తీర్చుకోలేని ఒక వికలాంగుడి పట్ల ఇంత క్రూరమైన విధానాన్ని అవలంబించడం ,ఈ దేశ ప్రజాస్వామ్యా, పతనావస్థకు ఒక ఉదాహరణగా అభిప్రాయపడుతున్నాం...ఇది సాయిబాబా సాధారణ మరణమని మేము అనుకోవట్లేదు. ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన వ్యవస్థీకృతమైన



హత్య.ఈ దేశంలో ప్రజాస్వామికమైన హక్కులు రోజురోజుకీ కాలరాయపడుతున్న ఈ సమయంలో ప్రొఫెసర్ సాయిబాబా లాంటి ఆలోచనపరుడు, మేధావి, ఉద్యమకారుడు, చనిపోవడమనేది భారతదేశ హక్కుల ఉద్యమానికి జరిగిన పెద్ద నష్టంగా పరిగణిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి డిటిఎఫ్ స్టేట్ ఎడిట్ కమిటీ మెంబర్ వేల్పుల రత్నం, ఎంఐఎఫ్, బిమోజు సదానందం,పొడిశెట్టి వెంకట రాజ్యం మాజీ ఎంపిటిసి, ఆల్ల కేశవులు, కొల్లూరు బుచ్చయ్య, అన్నాడి సత్తిరెడ్డి, మాడుగుల ఓదన్న, బొడ్డు ఐలయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ, నమిండ్ల రవీందర్ మాజీ సర్పంచ్, రామ్ సారన్న, కటూరి రాజేందర్, మలుగూరి కొమురయ్య, మోరే సతీష్,మిడిదొడ్డి శ్రీనివాస్, మట్టెడ ప్రకాష్, తునికి సమ్మయ్య, చదిరం సారంగం, కండె తిరుపతి వేల్పుల ప్రభాకర్, సంధ్యల వెంకన్న తదితరులు పాల్గొన్నారు





## దేవరగట్ట శ్రీ మాల మల్లేశ్వర స్వామి దర్శించుకున్న గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 13 ( పామిడి )

దేవరగట్టలో శ్రీ మాల మల్లేశ్వర స్వామి ని దర్శనం చేసుకున్న గుంతకల్లు నియోజకవర్గ, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు తన సోదరులు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, మరియు గుమ్మనూరు నారాయణస్వామి, తన సోదరుడు గుమ్మనూరు మదన్ విజయదశమి సందర్భంగా దర్శనం నిమిత్తం ప్రత్యేక పూజలు చేసుకోవడం జరిగింది. అనంతరం బన్నీ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, చూసుకుంటామని చెప్పారు. అలాగే విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషం ఉండాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీరప్ప, వీరనాగ, భీమప్ప చౌదరి, కుమార్ స్వామి. జెడ్పిటిసి లింగప్ప. లక్ష్మన్న, బాగాడి రాము, ఎంపీటీసీ మంజునాథ నాయక్, రామయ్య, సర్పంచ్ రామ్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఆలూరు గోవిందు, ముసనపల్లి సర్పంచ్ సోమ. ఆలూరు అన్నమయ్య, డీలర్ జయరాముడు, మరి స్వామి, ఆలూరు వీరేష్, ఎంకోబా, రామ్ నాయక్, నరేనికి సర్పంచ్ సోమ, పాల్గొన్నారు.





## 45వేలు పలికిన మాచర్ల అమ్మవారి లడ్డు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల.

దసరా పండుగ వేడుకలను పురస్కరించుకుని మాచర్ల పట్టణంలో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం లో ఆదివారం అమ్మవారి లడ్డు కి వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ 45వేల రూపాయలకు వేలం పాట పాడి అమ్మవారి లడ్డు ని కైవసం చేసుకున్నారు. అనంతరం దేవస్థానం కమిటీ వారు ఆయనకు లడ్డు ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.